# CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY

**(Accredited by NBA, NAAC with 'A' Grade)**

*(Approved by AICTE, Affiliated To Acharya Nagarjuna University)*

Chalapathi Nagar, LAM, Guntur-522034

**Event:** "Computer Awareness Programme

**Dates: 22/07/2019**

**Time:** 1:30 P.M

**Organized by:** CSE Department, Techwings Association,CIET.







## PAPER CLIPS



### కంప్యూటర్ పరిజ్ఞానం అవశ్యం

లాం (తాడికొండ), ఆగస్టు 22: ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం తెలుసుకోవాలని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలోని టెక్‌వింగ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో గుంటూరు భారత్‌పేటలోని రత్నగిరి కాలనీకి చెందిన మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో కంప్యూటర్ అవశ్యకత పెరిగిందని దానిని ఉపయోగించటం ఎలా అనేది విద్యార్థులు నేర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా కంప్యూటర్‌ని విడదీసి అందులో ఉన్న ప్రతి భాగం ఆవశ్యకతను వివరించారు. కంప్యూటర్‌ను బిగించటం కూడా ప్రయోగాత్మకంగా నేర్పించారు. ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ ప్రింట్, ఎంఎస్ పవర్‌పాయింట్ గురించి తెలిపారు. సమాచారాన్ని ఏవిధంగా పొందుపరుచుకోవాలనేది వివరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని జె.సుజాత మాట్లాడు తూ అన్ని దానాల్లో కెల్లా విద్యా దానం గొప్పదని తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానా న్ని ఉచితంగా నేర్పటం అభినందనీ యమన్నారు. తమ పాఠశాలలోని 200మంది విద్యార్థులకు కంప్యూటర్ గురించి అవగాహన కల్పించిందుకు కళాశాల యాజమాన్యం, టెక్‌వింగ్స్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కంప్యూటర్స్ గురించి అవగాహన కల్పిస్తున్న చలపతి కళాశాల విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Fri, 23 August 2019
https://epaper.andhrajyothy.com/c/42767155



ఈనాడు
epaper.eenadu.net

### కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన అవసరం

**లాం,(తాడి కొండ),న్యూస్ టుడే:** కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని లాం చలపతి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగ అధిపతి డాక్టర్ కే.కిరణ్‌కుమార్ అన్నారు. గుంటూరు భారత్ పేటలోని రత్నగిరి కాలనీలోని కార్పొరేషన్ పాఠశాల విద్యార్థులకు చలపతి కళాశాల టెక్స్‌వింగ్స్ అసోసియేషన్ విద్యార్థులు కంపూటర్ బేసిక్స్‌పై కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు కంప్యూటర్ విద్యపై పట్టు సాధించాలనే ఉద్దేశంతోనే టెక్స్‌వింగ్స్ అసోసియేషన్ పని చేస్తోందని తెలిపారు. కంప్యూటర్‌లోని విడి భాగాల గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ అన్నిదానాల్లో విద్యా దానం గొప్పదని తెలిపారు

కంప్యూటర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చలపతి టెక్‌వింగ్స్ అసోసియేషన్ విద్యార్థులు

Date : 23/08/2019 EditionName : ANDHRA PRADESH ( GUNTUR CITY, THADIKONDA ) PageNo : Page 02